క్లుప్తంగా...

నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

రామంతాపూర్: విశాల్ పీఎస్ కాలనీ ఫీడర్ల మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విశాల్ పీఎస్ కాలనీ, గణేష్‌నగర్, గోకుల్‌నగర్, బ్రహ్మచారి టెంపుల్, అదే విధంగా మధురానగర్, శ్రీనివాసపురం, విద్యుత్ ఫీడర్ల మరమ్మతుల కారణంగా మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అయ్యప్ప స్వామి ఎండోమెంట్ కాలనీ, ఆర్టీసీ కాలనీ, మధురానగర్, రాంశంకర్‌నగర్, వెంకట్‌రెడ్డినగర్, కామాక్షిపురంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సబ్ స్టేషన్ ఏఈ రాములు తెలిపారు.

నేటి నుంచి ఆరోరాలో అన్వేషణ

రామంతాపూర్: రామంతాపూర్ గణేష్‌నగర్‌లోని ఆరోరా కళాశాలలో మంగళవారం, బుధవారం రెండు రోజులు అన్వేషణ టెక్నో కల్చరల్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ మాధవి తెలిపారు. ఈ ఫెస్టివల్‌లో వివిధ సంస్థలకు చెందిన మేధావులు పాల్గొంటారని తెలిపారు.

ఆహ్వానం

రామంతాపూర్: గచ్చిబౌలిలోని బాలయోగి స్టేడియంలో మంగళవారం నిర్వహించే విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 125వ జయంతి వేడుకలను ముఖ్య అతిథులుగా పాల్గొని రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము, గవర్నర్ తమిళిసై హాజరయ్యే కార్యక్రమానికి రామంతాపూర్‌కు చెందిన అయుష్ యోగా డైరెక్టర్ ప్రముఖ యోగా థెరపిస్ట్ డాక్టర్ దొడ్ల సత్యారెడ్డికి సోమవారం జయంతి ఉత్సవాలు కమిటీ ప్రధాన కార్యదర్శి నన్నపనేని నాని రాజు ఆహ్వాన పత్రం అందజేశారు.

మినీ పార్కు ప్రారంభం



అల్వాల్: అల్వాల్‌లోని హెచ్‌ఎంటీ ఆఫీసర్స్ కాలనీలో వరద పద్మ, బాలరామ్‌గౌడ్‌ల సౌజన్యంతో నిర్మితమైన సత్యసాయి మినీ పార్కును సోమవారం కాలనీవాసులు ప్రారంభించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు పి.ప్రేమ్‌సాగర్‌రావు, కార్యదర్శి ఎం.రాజిరెడ్డి, కోశాధికారి టి.శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఎం.శ్రీనివాసరావు, సీహెచ్.రమేష్‌రావు తదితరులు ఉన్నారు.

వార్డు కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ



మల్కాజిగిరి: ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ డివిజన్ వసంతపురి కాలనీలో ఉన్న డివిజన్ వార్డు కార్యాలయాన్ని జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్‌తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. అక్కడ విధులు నిర్వర్తిస్తున్న అధికారులు, సిబ్బందిని ప్రజలు నుంచే వచ్చే ఫిర్యాదులపై ఆరా తీశారు. ఏదైనా సమస్యలు ఉంటే జీహెచ్‌ఎంసీ యాప్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. కార్యక్రమంలో డీసీ రాజు, ఈఈ లక్ష్మణ్, ఏసీపీ గజానంద్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ భర్త, వారి అనుచరులపై ఫిర్యాదు

బోడుప్పల్: తన భర్తపై దాడి చేసిన కార్పొరేటర్ భర్త, వారి అనుచరులపై చర్యలు తీసుకోవాలని ఓ మహిళ మేడిపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు, ఫిర్యాదురాలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బోడుప్పల్ దేవేందర్‌నగర్ ఫేస్–1లో బైరిగొండ మల్లేష్, వారి భార్య మాధవి నివాసం ఉంటున్నారు. మల్లేష్ కాలనీ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. 1వ తేదీన నా భర్త మల్లేష్‌ను స్థానిక కార్పొరేటర్ భర్త దానగల్ల యాదగిరి, వారి అనుచరులు పల్లెర్ల నరేష్, పల్లెర్ల బాలకృష్ణ, దానగల్ల వెంకటేశ్, చిన్నింగల్ల శ్రీకాంత్, మైసగల్ల శివ, బెక్కం శివ, మల్లిపాక శంకర్‌తో పాటు కొంతమంది దాడి చేశారన్నారు. తీవ్ర గాయాలు కావడంతో ఆర్‌బీఎం హాస్పిటల్‌లో చేర్పించగా చికిత్స చేయించినట్లు వెల్లడించారు. దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె పేర్కొంది. పోలీసులు దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

కోడలి ఆత్మహత్య కేసులో అత్తమామ రిమాండ్

మల్లాపూర్: కోడలి ఆత్మహత్య కేసులో నాచారం పోలీసులు అత్తామామలను సోమవారం అరెస్ట్ చేశారు. వివరాలు.. గత నెల 20న నాచారం శాంతి గార్డెన్ అపార్ట్‌మెంట్‌లో సనా(29) భర్తకు, అత్తమామలకు ఫేస్‌బుక్ లైవ్ వీడియో పెట్టి ఆత్మహత్య చేసుకుంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు అత్త కిరణ్ పటియాల, మామ యుద్దీర్‌సింగ్ పటియాలను సోమవారం రాజస్థాన్‌లో అరెస్ట్ చేసి తీసుకువచ్చారు. ఎల్‌బీనగర్ కోర్టులో ప్రవేశ పెట్టినట్లు పోలీసులు తెలిపారు.



ఉప్పల్ ధర్మపురి కాలనీ సాయిబాబా ఆలయంలో మేయర్ విజయలక్ష్మి, కార్పొరేటర్ గీత



ఉప్పల్ ధర్మపురి కాలనీ సాయిబాబా ఆలయ ముఖ ద్వారాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి



పీర్జాదిగూడలో గురుపౌర్ణమి వేడుకల్లో ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు, మేయర్ జక్కా వెంకట్ రెడ్డి



నాచారం గౌడల్లి రామకృష్ణ ఇంట్లో చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి



అల్వాల్ రామ్‌నగర్ కాలనీలో కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్‌రెడ్డి, సబితకిషోర్



సాయినగర్ సాయిబాబా ఆలయంలో కార్పొరేటర్ సునీత రాముయాదవ్ దంపతులు

ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

గురుపౌర్ణమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయాల్ని సుందరంగా అలంకరించి ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అభిషేకాలు, అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు పెద్దఎత్తున అన్నదానం నిర్వహించారు. గురుపౌర్ణమి సందర్భంగా సాయిబాబా ఆలయాల్లో పెద్దఎత్తున పూజలు నిర్వహించారు.



ఆనంద్‌బాగ్‌లో సాయిబాబాకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



వెంకట్‌రెడ్డినగర్‌లో మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్ తదితరులు



రామంతాపూర్ సాయిబాబా ఆలయంలో కాంగ్రెస్ నేతల రాగిడి లక్ష్మారెడ్డి



విష్ణుపురిలో బాబా ఆలయంలో కార్పొరేటర్ శ్రవణ్

అల్వాల్‌లో మౌలిక వసతుల కల్పనకు కృషి

అల్వాల్: అల్వాల్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని స్థానిక కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం అల్వాల్ డివిజన్ పరిధిలోని రాంనగర్‌లో ఆమె జలమండలి అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో నీటి నిల్వలు, మురుగు కాల్వలకు సంబంధించిన ఫిర్యాదులను తెలుసుకున్నారు. అన్ని మ్యాన్‌హోల్స్‌ను తెరిచి లైన్లను తనిఖీ చేశారు. బ్లాక్ అయిన మ్యాన్‌హోల్‌ను శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని, త్వరలో శంకుస్థాపన చేస్తామన్నారు. కార్యక్రమంలో వర్క్స్ ఇన్‌స్పెక్టర్ రామారావు, జలమండలి అధికారులు శేఖర్, కవిత, నాగేశ్వర్‌రావు, అరవింద్, కాలనీవాసులు వాణి, శ్రీను, సాయిలక్ష్మి, ప్రసన్న, రేణుక, పులిత్ర, హరిత తదితరులు పాల్గొన్నారు.



రామ్‌నగర్ కాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్‌రెడ్డి

బీఆర్‌ఎస్ హయాంలో అభివృద్ధి లేదు



మౌలాలిలో పాదయాత్ర చేస్తున్న శ్రీధర్

మౌలాలి: మౌలాలి డివిజన్ ఈస్ట్ మారుతీనగర్, న్యూ మారుతీనగర్‌లో సోమవారం కాలనీ నేస్తం – కాంగ్రెస్ హస్తం పేరుతో డీసీసీ అధ్యక్షులు నందికంటి శ్రీధర్ పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మల్కాజిగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ హయాంలో చేసిన అభివృద్ధే కనిపిస్తోందన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి లేదన్నారు. ఈ ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. కాంగ్రెస్ నాయకులు వెంకటేష్‌యాదవ్, వంశీ ముదిరాజ్, దేవసాయం, నాగేష్, రామకృష్ణ, ఫారుక్, జయరాం, నాగరాజుగౌడ్, చంద్రకళ, భాగ్యరాణి, విజయలక్ష్మి, యశోదమ్మ, నిర్మల, ఆశ, మాధవి, శ్రీనివాస్‌గౌడ్, రాంచందర్, గఫూర్, శంకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ కులంపై దాడులను ఖండించాలి

సినీ దర్శకుడు వీఎన్ ఆదిత్య

మేడిపల్లి: వివాహ వ్యవస్థలో బ్రాహ్మణ బిడ్డలకు సరైన సంబంధాలు లభించక తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో బ్రాహ్మణ సంక్షేమ వేదిక, వివాహ పరిచయ వేదికను ఏర్పాటు చేయడం గొప్ప విషయమని సినీ దర్శకుడు వీఎన్ ఆదిత్య అన్నారు. సోమవారం మేడిపల్లి ఎం కన్వెన్షన్ హాల్లో సమావేశాన్ని నిర్వహించారు. వీఎన్ ఆదిత్య మాట్లాడుతూ.. బ్రాహ్మణ కులంపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ప్రముఖ పత్రికా కాలమిస్ట్ ఎర్రాప్రగడ రామకృష్ణ, ప్రముఖ ప్రవచనకర్త అనంతలక్ష్మి, ఏబీసిక్స్ చానల్ అధినేత విష్ణుదాస్ శ్రీకాంత్, బిర్లామందిర్ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహాచార్యులు, బ్రాహ్మణ సంక్షేమ వేదిక వ్యవస్థాపక కార్యదర్శి బాలశ్రీనివాస్, పావనీశర్మ, చొప్పకట్ల రాము, రవికుమార్, అచ్యుత్, సురేష్ సుబ్బారావు, శారద, ఉజ్వల, ఫణీంద్ర ఉన్నారు.

ఐక్యంగా హక్కులు సాధించుకోవాలి



కుషాయిగూడ: టూ వీలర్ మెకానిక్‌లంతా ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలని కాప్రా టూ వీలర్ మెకానిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎర్రొజు మహేందర్‌చారి అన్నారు. మెకానిక్స్ డే సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం హెచ్‌ఎంఆర్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇతర కార్మిక సంఘాలను గుర్తిస్తున్నట్లుగానే టూ వీలర్ మెకానిక్‌లను గుర్తించి ప్రభుత్వ పథకాలు వర్తించేలా చూడాలన్నారు. మహంకాళి శివ, శివకుమార్, శ్రీకాంత్, ప్రభాకర్, పృథ్వి, శ్రీనివాస్, నర్సింగ్, హరి పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని నారాయణ స్కూల్‌పై చర్యలు



మల్కాజిగిరి: మల్కాజిగిరిలో నిబంధనలు పాటించని నారాయణ స్కూల్‌పై మల్కాజిగిరి మండల అధికారి చర్యలు తీసుకున్నారు. సోమవారం ఏబీవీపీ మల్కాజిగిరి, ఉప్పల్ నాయకులు పాఠశాలలో నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ అమ్ముతున్నారని పాఠశాల నిర్వాహణకు అనుమతులు లేవని ఫిర్యాదు చేశారు. ఏంఈవో శశిధర్ ఆదేశాల మేరకు పాఠశాలను తనిఖీ చేసిన సిబ్బంది అక్కడ విక్రయిస్తున్న పుస్తకాలు, యూనిఫామ్‌లను స్వాధీనం చేసుకొని పాఠశాలను సీజ్ చేశారు. ఏంఈవో మాట్లాడుతూ నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని, వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు.

ట్రాఫిక్ పోలీసులకు అత్యవసర సర్వీసులపై శిక్షణ

ఉప్పల్: ఉప్పల్ ట్రాఫిక్ పోలీసులకు సోమవారం సర్వేజనా ఫౌండేషన్, హెడ్ డిజిటల్ సంయుక్తాధ్వర్యంలో స్టేషన్ ఆవరణలో అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమయ స్ఫూర్తి తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. కార్డియో, పల్మోనరీ, సీపీఆర్ ఇతర అత్యవసర సర్వీసులను ఎలా అందజేయాలి తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి ప్రాథమిక చికిత్స తదితర అంశాలను వివరించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసరావు, చిరంజీవి, జగన్ మోహన్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారిని ఆరాధిస్తే అన్నీ శుభాలే..



ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి

రామంతాపూర్: రామంతాపూర్ డివిజన్ పరిధిలోని సాయికృష్ణ కాలనీలో శ్రీమైసమ్మ దేవాలయ ప్రథమ వార్షికోత్సవానికి సోమవారం ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ దేవతలైన అమ్మవార్లను ఆరాధిస్తే అన్ని శుభాలే కలిగి దుష్టశక్తులు దూరం అవుతాయన్నారు. కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ సేవా సంఘం కమిటీ సభ్యులు బాలయ్య, టీఆర్‌ఎస్ నేతలు రవి కుమార్, రవీందర్‌రెడ్డి, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

బహిరంగసభను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంపాల పద్మారెడ్డి

కుషాయిగూడ: బీజేపీ తొమ్మిదేళ్ల పాలనపై జన్ సంపర్క్ అభియాన్ పేరుతో తలపెట్టిన ఇంటింటికీ బీజేపీ ప్రచారం కార్యక్రమం ముగింపు సందర్భంగా ఈ నెల 6వ తేదీన ఏఎస్‌రావునగర్ సొసైటీ గ్రౌండ్‌లో బహిరంగసభ నిర్వహించ తలపెట్టినట్లు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంపాల పద్మారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన కుషాయిగూడలో బహిరంగసభ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఉప్పల్ అసెంబ్లీకి సంబంధించి ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఈటల రాజేందర్ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఉప్పల్ నియోజకవర్గానికి సంబంధించిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై బహిరంగసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బీజేపీ జిల్లా నాయకులు వెంకటాచలం, మునుగంటి రాంప్రదీప్, ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ బాలచందర్, డివిజన్ పార్టీల అధ్యక్షులు, నేతలు తాళ్ల ఆనంద్‌గౌడ్, వినోద్, రమేష్, లక్ష్మణ్, వెంకులు తదితరులు పాల్గొన్నారు.

డేంజర్.. డివైడర్స్

- నాగోల్ బ్రిడ్జి వద్ద ఆదమరిస్తే అంతే సంగతులు
- ఇండికేటర్ లేక రోడ్డు డివైడర్‌తో ప్రమాదాలు



ఉప్పల్ నుంచి నాగోల్ వెళ్లే నాగోల్ బ్రిడ్జి వద్ద ప్రమాదకరంగా రోడ్డు డివైడర్

ఉప్పల్: ఉప్పల్ నుంచి నాగోల్ బ్రిడ్జి వరకు రోడ్డుపై ఏర్పాటు చేసిన డివైడర్లు ప్రమాదకరంగా మారాయి. రోడ్డు మధ్యలో ఎలాంటి ఇండికేటర్లు లేకుండా డివైడర్లు ఉండటంతో ఉప్పల్ నుంచి ఎల్‌బీనగర్ వెళ్లే వారు కాస్త ఆదమరిస్తే చాలు అంతే సంగతులు. ఇక రాత్రివేళ పరిస్థితి మరింత దారుణంగా మారింది. ఈ కారణంగా అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఉప్పల్ నుంచి నాగోల్ వెళ్లే వంతెన వద్ద డివైడర్‌ను కాంక్రీట్‌తో ఏర్పాటు చేశారు. గతంలో రేడియం ఇండికేషన్లు ఉండేవి. అవి కాస్తంతా ప్రయాణికులను అప్రమత్తం చేసేది. కానీ ఆర్నెళ్లుగా డివైడర్‌ను పలు వాహనాలు ఢీకొట్టాయి. దానికి తోడు స్టిక్కర్లు సైతం లేకుండా పోయాయి. ప్రస్తుతం డివైడర్ ప్రమాదకరంగా మారింది. ఇదే విషయాన్ని ట్రాఫిక్ పోలీసులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు, బంగ్లా శ్రీనివాస్ తదితరులు ఆరోపిస్తున్నారు. వెంటనే భద్రత ఏర్పాట్లు, రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

ప్రమాదాలు జరగకుండా..

త్వరలోనే ఆ ప్రాంతాలను పరిశీలించి రేడియం స్టిక్కర్స్ ఏర్పాటు చేయిస్తాం. ఉన్నతాధికారులతో చర్చించి ప్రమాదాలు జరగకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటాం. వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తాం.

– అశోక్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ



అల్వాల్: మచ్చబొల్లారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం మాచిరాజు రవితేజ స్మారకార్థం మాచిరాజు జోగిరాజు కుటుంబ సభ్యులు విద్యార్థులు ఉచితంగా నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాచిరాజు జోగిరాజు మాట్లాడుతూ తన పుత్రుడి జ్ఞాపకార్థం నోట్‌బుక్స్ పంపిణీ చేశామన్నారు. రానున్న రోజుల్లో మంచి ఫలితాలు సాధించిన ఇద్దరు బాల, బాలికలకు ఇంటర్ వరకు అయ్యే ఖర్చును అందజేస్తానన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

అల్వాల్: ప్రజలు ఉచితంగా వైద్య శిబిరాలు నిర్వహించడమే నందికంటి శ్రావణ్‌కుమార్ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశమని ఫౌండేషన్ చైర్మన్, డీసీసీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ అన్నారు. మచ్చబొల్లారం డివిజన్‌లోని తోళ్ల కార్ఖానాలోని ప్రభుత్వ పాఠశాల వద్ద సోమవారం నందికంటి శ్రావణ్‌కుమార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని నందికంటి శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా గుండె సంబంధించిన వ్యాధులు, బీపీ, షుగర్, లివర్ వాధ్యులతో పాటు కిడ్నీకి సంబంధిచిన వ్యాధులపై పరీక్షలు చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పవన్, కృష్ణగౌడ్, అశోక్‌రెడ్డి, శ్రీనివాసులు, శివశంకర్, రాంబాబు, సత్యనారాయణ, బలరాం, సతీష్, వీనస్‌మేరి ఫహీం, డాక్టర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న నందికంటి శ్రీధర్

జర్నలిస్టులకు అండగా ఉంటా

మల్కాజిగిరి: మల్కాజిగిరి నియోజకవర్గంలో పని చేస్తున్న జర్నలిస్టులకు అండగా ఉంటానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి అన్నారు. మల్కాజిగిరి ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం అధ్యక్షుడు బాలరాజు ఆధ్వర్యంలో ఆనంద్‌బాగ్‌లో ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రం అందజేశారు. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో పనిచేసే జర్నలిస్ట్‌ల్లో అర్హులైన వారికి దళితబంధు, గృహలక్ష్మి, ఆరోగ్య బీమా, డబుల్ బెడ్ రూమ్ పథకంలో అవకాశం కల్పించాలని కోరామని బాలరాజు, కార్యదర్శి విశాల్‌యాదవ్ తెలిపారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. గౌరవ అధ్యక్షుడు రవియాదవ్, కోశాధికారి రహమాన్, ఉపాధ్యక్షులు మల్లేష్‌గౌడ్, పవన్, మనోహర్, కుమార్, కార్యదర్శులు సుధాకర్, మండే సురేష్, సభ్యులు సత్యనారాయణ, సంతోష్, ప్రశాంత్, సలహాదారులు రాజేశ్వర్‌రెడ్డి, లవకుమార్, సునీల్ రెడ్డి ఉన్నారు.



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న ప్రెస్‌క్లబ్ ప్రతినిధులు

అవినీతి కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలి



డీసీ శంకర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నేతలు

కాప్రా: సర్కిల్ పరిధిలోని వివిధ కాలనీల్లో చేపట్టిన అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తూ అవినీతికి పాల్పడుతున్న కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలని సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ కార్యదర్శి దామోదర్‌రెడ్డి డిమాండ్ చేశారు. కాప్రా సర్కిల్‌లో అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులను తక్షణమే పూర్తిచేయాలని కోరుతూ సోమవారం కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎస్.శంకర్‌కు సీపీఐ నేతలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాప్రా డివిజన్ ప్రశాంత్‌నగర్, మాధవపురి, గ్రీన్ పార్క్ ఎన్‌క్లేవ్, అరుల్ కాలనీతో పాటు పలు కాలనీల్లో రోడ్ల పనులు పూర్తి కాకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, అవినీతికి అధికారుల అలసత్వమే కారణమని ఆరోపించారు. రోడ్ల నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించకుండా అధికారులతో కుమ్మక్కై అవినీతికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. కాంట్రాక్టర్లతో కుమ్మక్కైన అధికారులను గుర్తించి చర్యలు తీసుకుని, అలసత్వం, అవినీతికి పాల్పడుతున్న కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సత్యప్రసాద్, సీపీఐ నేతలు బాబురావు, గిరిబాబు, మురళి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ స్థలాన్ని భక్తుల అవసరాలకే ఉపయోగించాలి

కాప్రా: కుషాయిగూడ శ్రీపద్మావతి వేంకటేశ్వర స్వామి ఆలయానికి చెందిన స్థలాన్ని కేవలం భక్తుల అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని కాప్రా డెవలప్‌మెంట్ ఫోరం ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఆలయ స్థలాన్ని వ్యాపార సముదాయానికి లీజుకు ఇచ్చి పెట్రోల్ బంక్ నిర్మించాలనే ప్రతిపాదనలను తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. ఈ విషయంపై సోమవారం ఆలయ ఈవో వీరేశంను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆలయ స్థలం వ్యాపార సముదాయానికి లీజుకు ఇస్తే పూర్తిగా ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోతుందని, భక్తుల మనోభావాలను దెబ్బతీసే ఇలాంటి ప్రతిపాదనలకు ఆమోదం తెలపవద్దని విజ్ఞప్తి చేశారు. ఆలయానికి ఆదాయ మార్గం కావాలనుకుంటే ఆ స్థలంలో కొంతమేర షాపులు నిర్మించి అద్దెకిచ్చి, మిగిలా స్థలంలో భక్తుల సౌకర్యార్థం ఉపయోగించాలని సూచించారు. కార్యక్రమంలో కాప్రా సర్కిల్ డెవలప్‌మెంట్ ఫోరం ప్రతినిధులు పాల్గొన్నారు.



ఈవో వీరేశంకు వినతిపత్రం అందజేస్తున్న కాప్రా డెవలప్‌మెంట్ ఫోరం ప్రతినిధులు

మెరుగైన వైద్య సేవలు అందించాలి



మల్లాపూర్ బస్తీ దవాఖానాలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

మల్లాపూర్: బస్తీ దవాఖానాకు వచ్చే వారికి మెరుగైన వైద్యం అందించాలని మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి వైద్యులకు సూచించారు. సోమవారం మల్లాపూర్ ఎస్సీనగర్‌లోని బస్తీ దవాఖానాను ఆయన సందర్శించారు. అనంతరం రక్త పరీక్షలను చేయించుకున్నారు. బస్తీ దవాఖానాకు వస్తున్న మందుల స్టాక్ వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతోనే బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేసిందన్నారు. డాక్టర్, నర్స్‌తో పాటు సపోర్టింగ్ స్టాఫ్ అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తారన్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి డాక్టర్ షర్మిల, సిబ్బంది మంజుల, నవీన్ తదితరులు ఉన్నారు.